# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 1.10.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 97 ‖ వెల (Price) రూ.6.50


మంగళ వారం, సూర్యోదయం: 6-06, సూర్యాస్తమయం: 6-05. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం కృష్ణ పక్షం తిథి: చతుర్దశి రాత్రి 9-40 వరకు. నక్షత్రం: పూర్వఫల్గుణి ఉదయం 9-16 వరకు, తదుపరి ఉత్తరఫల్గుణి. వర్జ్యం: సాయంత్రం 5-25 నుంచి రాత్రి 7-13 వరకు. రాహుకాలం: పగలు 3-04 నుంచి సాయంత్రం 4-34 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-30 నుంచి ఉదయం 9-18 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 10-53 నుంచి రాత్రి 11-41 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 4-14 నుంచి మర్నాడు ఉదయం 6-03 వరకు.



**సచ్చుడో, బతుకుడో తెలుస్తలేదు.. కంటనీరు ఆగుతలేదు**

సోమవారం అత్తాపూర్‌లో పర్యటించిన కేటీఆర్ ముందు గోడు వెళ్లబోసుకున్న మూసీ బాధితురాలు రేణుక



**మా ప్రాణం పోయినా మకాన్ ఖాళీ చెయ్యం**

నోటీసులకు వ్యతిరేకంగా కిషన్‌బాగ్‌లో నినదిస్తున్న వృద్ధురాలు, చిన్నారి






ఐదు వేలు తీసుకొని మూసీ బాధితులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నరని మంత్రి శ్రీధర్‌బాబు అంటున్నడు. కాంగ్రెస్‌లాగా 50 కోట్లకు పీసీసీ ప్రెసిడెంట్, 500 కోట్లకు సీఎం పదవిని అమ్ముకోవడం, మంత్రులు పర్సంటేజీలు పంచుకోవడం లాంటి దిక్కుమాలిన అలవాట్లు ప్రజలకు ఉండవు. గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు ఏడుస్తుంటే పైసలు తీసుకొన్నరని మాట్లాడ్డానికి మంత్రికి మనసెలా ఒప్పింది?

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

పేదలను ఇబ్బందులు పెట్టే ఇసొంటి సీఎంను ఇప్పటిదాక చూడలే. ఎవరెవరో వస్తరు.. ఇంటిపై ఏదో రాస్తరు.. ఖాళీ చేయాలని బెదిరిస్తరు.. పిల్లలు, మహిళలు, గర్భిణులు బిక్కుబిక్కుమంటున్నరు. రాత్రింబవళ్లు భయంలోనే బతుకుతున్నం. కాంగ్రెస్ వస్తే పరిస్థితి ఇంత దారుణంగా మారుతదని అస్సలు ఊహించలే. అక్రమంగా ఇల్లు కట్టుకోలేదు. పర్మిషన్లతోటి కట్టుకున్నం. డాక్యుమెంట్లన్నీ ఉన్నయ్.

-సునీత, భరత్‌నగర్ కాలనీ, అత్తాపూర్

## బాధితులకు అండగా ఉంటం.. బుల్డోజర్‌ను అడ్డుకుంటం

-కథనాలు 2,11 పేజీల్లో..

- 2400 కి.మీ 'నమామి గంగే'కు 40 వేల కోట్లు.. 55 కి.మీ మూసీకి లక్షన్నర కోట్లా?
- కుర్చీ కోసం రేవంత్ నజరానా.. ఢిల్లీకి 25 వేల కోట్లు.. కాంగ్రెస్‌కు ఇదో 'రిజర్వ్‌బ్యాంక్'!
- పేదల ఇండ్లను మూసీలో కలుపుతుంటే బీజేపీ నాయకులు నోరెందుకు మెదపరు?
- పేదల పాలిట కాలయముడిలా రేవంత్.. రాహుల్, ప్రియాంకకు ఈ ఆక్రందన పట్టదా?
- మీ రెడ్‌లైన్లు కాదు.. మీకు మేమే డెడ్‌లైన్లు పెడతాం.. అవసరమైతే మరో సాగరహారం
- బాధితులకు కేటీఆర్ భరోసా.. మూసీ పరీవాహక ప్రాంతాల్లో బీఆర్ఎస్ నేతల పర్యటన

# చెప్పినా వినరా! జైలుకు పంపాల్నా?

### ఈ ఏకపక్ష కూల్చివేతలేంది? ప్రజలను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారా?

### రేపు హైకోర్టు, చార్మినార్‌లనూ కూల్చమంటే యంత్రాలను, సిబ్బందిని పంపుతారా?

### పొలిటికల్ బాసులో, పై ఆఫీసర్లో చెప్పినట్టు నడుచుకుంటే బలయ్యేది మీరే: హైకోర్టు

- శని, ఆదివారాల్లో, కోర్టు సెలవుల్లో ఇండ్ల కూల్చివేతలేంది?
- కూల్చివేతలపై ఉన్న శ్రద్ధ కోర్టు ఆర్డర్ చదవడంలో లేదా?
- ఉరి తీసే ముందు కూడా చివరి కోరిక అడుగతరు.. మీరు ఇచ్చిన నోటీసులకు వివరణ కూడా వినలేరా?
- 48 గంటల నోటీస్ ఇచ్చి 40 గంటల్లోనే కూల్చేస్తరా?
- హైడ్రా నోడల్ ఏజెన్సీనే!.. దానికున్న చట్టబద్ధతేంది?
- చర్లపల్లి, చంచల్‌గూడ జైళ్లకు పంపితే తెలిసివస్తుంది..!
- హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టు స్ట్రాంగ్ వార్నింగ్
- అమీన్‌పూర్ తహసీల్దార్‌పైనా న్యాయమూర్తి ఆగ్రహం
- హైడ్రా ఏర్పాటు జీవో-99పై స్టే ఇస్తామని హెచ్చరిక
- తదుపరి విచారణ 15కు వాయిదా.. స్టేటస్ కో జారీ

చట్టాలను అమలు చేయకుండా కోర్టు ఉత్తర్వులను ఖాతరు చేయకుండా కూల్చివేతలే ఏకైక లక్ష్యంగా దూకుడుగా చర్యలు తీసుకునే వాళ్లను చర్లపల్లి, చంచల్‌గూడ జైళ్లకు పంపితే పరిస్థితులు తెలిసివస్తాయి. కూల్చివేతలకు ముందు నోటీసులు జారీచేసి ఆక్రమణదారుడి వివరణ కోరాలని తెలియదా? ఉరితీసే ముందు కూడా ఆ వ్యక్తి చివరి కోరిక అడుగుతారు కదా.

"ప్రజలను భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తున్నారా? చట్టాలతో పనిలేకుండా కూల్చివేత చర్యలు తీసుకుంటుంటే హైకోర్టులు ఏమీ చేయకుండా కూర్చుని ఉంటాయని అనుకుంటున్నారా? నోటీసులు జారీ చేసినప్పుడు వారి వాదన కూడా వినాలని తెలియదా? శనివారం సాయంత్రం నోటీసు ఇచ్చి.. ఆదివారం కూల్చివేస్తారా? కోర్టు పనిదినం సోమవారం వరకు ఆగలేకపోతున్నారా? - హైకోర్టు

› 10

### మూసీ ఆక్రమణలపై నోటీసులు ఇప్పుడా?

- 1900లో ఎఫ్‌టీఎల్ నిర్ధారిస్తే ఇప్పుడు నిర్మాణాల తొలగింపునకు చర్యలా?
- ఆక్రమణల తొలగింపుపై మీ విధానమేమిటి?
- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు
- చట్టప్రకారమే చర్యలు ఉండాలని ఆదేశం
- విచారణ ఈ నెల 16కు వాయిదా › 10





### కూల్చివేతలపై సుప్రీం సీరియస్

- వారించినా వినని అస్సాం సర్కారుకు కోర్టు ధిక్కరణ నోటీసు
- తమ అనుమతి లేకుండా ఇండ్లు కూల్చొద్దని పునరుద్ఘాటన › 7

### కాంగ్రెస్‌లో హైడ్రా చిచ్చు

- బుల్డోజర్ కూల్చివేతలపై రెండుగా చీలిన పార్టీ.. ప్రభుత్వం › 10
- హైడ్రా కొంపముంచుతున్నదని బహిరంగంగానే విమర్శలు
- పేదల గూడు కూల్చే పార్టీగా కాంగ్రెస్ మిగులుతదని ఆవేదన



### మిథున్‌కు దాదా సాహెబ్ ఫాల్కే › 14

డిస్కో డాన్సర్‌కు అత్యున్నత పురస్కారం


### అదనంగా 2.5 లక్షల వీసా అపాయింట్‌మెంట్లు › 7

భారతీయులకు అమెరికా శుభవార్త

### సుదీర్ఘ పోరాటానికి సిద్ధం!

ఇజ్రాయెల్ భూతల దాడులకు దిగినా ఎదుర్కొంటాం: హెజ్బొల్లా ప్రకటన › 7

సెంట్రల్ బీరుట్‌పై తొలిసారి ఇజ్రాయెల్ వైమానిక దాడి





కామారెడ్డి జిల్లా గాంధారిలో రుణమాఫీపై నిర్వహించిన అఖిలపక్ష ధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సురేందర్

## రబీ వచ్చినా రైతుభరోసా ఏదీ?

- సోమవారంతో ముగిసిన వానకాలం పంట సీజన్
- పంట కోతలు మొదలైనా అందని పెట్టుబడి సాయం
- కమిటీలు, అభిప్రాయ సేకరణ పేరుతో హంగామా
- పెంచి ఇస్తామంటూ ఎన్నికల్లో కాంగ్రెస్ వాగ్దానం
- ఉన్నదీ ఊడగొడ్తున్నారంటూ రైతుల ఆగ్రహం

11 సీజన్లు నిర్విరామంగా ఇచ్చిన కేసీఆర్ సర్కారు

రెండు సీజన్లకే కాంగ్రెస్ సర్కారు ఆపసోపాలు › 12




## డీఎస్సీ ఫలితాలు విడుదల

- వెబ్‌సైట్‌లో జనరల్ ర్యాంకింగ్ లిస్టు
- నేటి నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్
- 9న నియామకపత్రాల అందజేత
- డీఎస్సీ జిల్లా టాపర్‌గా ఆటో డ్రైవర్
- జిల్లా ర్యాంక్ కొట్టిన తండ్రీ కొడుకు

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ): ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఉద్దేశించిన డీఎస్సీ-2024 ఫలితాలు విడుదలయ్యాయి. మొత్తం 11,062 పోస్టులకు సంబంధించిన ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం సచివాలయంలో విడుదల › 13వ పేజీలో

## సిద్ధరామయ్యపై ఈడీ కేసు

### ముడాపై మనీలాండరింగ్ అభియోగం

### మరిన్ని చిక్కుల్లో కర్ణాటక సీఎం



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30: ముడా భూముల కుంభకోణంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మరిన్ని చిక్కుల్లో కూరుకుపోతున్నారు. ఈ స్కామ్‌పై తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా రంగంలోకి దిగింది. రాష్ట్ర లోకాయుక్త పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా సిద్ధరామయ్య, మరికొందరిపై మనీలాండరింగ్ కేసు నమోదుచేసింది. ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టు ఆదేశాల మేరకు లోకాయుక్త పోలీసులు శుక్రవారం సిద్ధరామయ్యపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇందులో సిద్ధరామయ్యను ఏ1గా, ఆయన భార్య బీఎం పార్వతిని ఏ2గా, బావమరిది › 7వ పేజీలో

## 23వ సారి ఢిల్లీకి సీఎం రేవంత్

### తాజా పరిణామాలతో హడావుడిగా పయనం

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం రాత్రి ఢిల్లీకి వెళ్లారు. ఆయన మంగళవారం రాత్రి లేదా బుధవారం తిరిగి వస్తారని సమాచారం. వాస్తవానికి ఆయన షెడ్యూల్‌లో ఢిల్లీ పర్యటన లేదని, తాజా పరిణామాల నేపథ్యంలో హడావుడిగా బయల్దేరినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఆదివారం అస్వస్థతకు గురైన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లారని కాంగ్రెస్ వర్గాలు చెప్తున్నాయి. కానీ, › 13వ పేజీలో



సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం చౌటపల్లిలో దుండగులు నిప్పుపెట్టడంతో పాక్షికంగా దెబ్బతిన్న తెలంగాణ తల్లి విగ్రహం

## తెలంగాణ తల్లి విగ్రహానికి నిప్పు

### సిద్దిపేట జిల్లా చౌటపల్లిలో దుండగుల దుశ్చర్య

### పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు

అక్కన్నపేట, సెప్టెంబర్ 30: సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం చౌటపల్లిలో తెలంగాణ తల్లి విగ్రహానికి ఆదివారం రాత్రి గుర్తుతెలియని దుండగులు నిప్పు పెట్టారు. గ్రామంలోని బురుజు చౌరస్తా వద్ద నిరుడు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. త్వరలో విగ్రహావిష్కరణ చేయాల్సి › 12వ పేజీలో

## రాజకీయాల్లోకి దేవుళ్లను లాగొద్దు!

### చంద్రబాబుకు సుప్రీం తలంటు

- తిరుమల లడ్డూలో కల్తీ జరిగినట్టు సాక్ష్యాలున్నాయా?
- కల్తీ జరుగలేదని ఈవో చెప్పాక.. మీరెలా జరిగిందంటారు?
- కల్తీపై ఇతర ల్యాబ్స్‌లో సెకండ్ ఒపీనియన్ తీసుకొన్నారా?
- జూలైలో నివేదిక వస్తే, సెప్టెంబర్‌లో తీరిగ్గా చెప్పడమేంటి?
- సిట్ విచారణకు ఆదేశించిన తర్వాత ముఖ్యమంత్రి మీడియా ముందుకొచ్చి మాట్లాడాల్సిన అవసరమేంటి?
- రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న సీఎం ఇలా చేయొచ్చా?
- తన వ్యాఖ్యలతో భక్తుల మనోభావాలను గాయపర్చారు
- తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు
- కల్తీపై ఆధారాలేవీ కనిపించట్లేదన్న సర్వోన్నత న్యాయస్థానం



(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ): తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడారన్న వివాదం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ అంశంపై సోమవారం విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరిని తీవ్రంగా తప్పుబట్టింది. కనీసం దేవుడినైనా రాజకీయాలకు దూరంగా ఉంచాలని హితవుపలికింది. లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించారనడానికి తగిన ఆధారాలు తమకైతే కనిపించడంలేదన్న అత్యున్నత ధర్మాసనం.. కల్తీ నెయ్యిని లడ్డూలో వాడారో లేదో పూర్తిగా తెలియకుండా ఎలా ప్రకటన చేస్తారని చంద్రబాబును నిలదీసింది. ఈ వివాదంపై విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) రాష్ట్రప్రభుత్వం నియమించిందని గుర్తుచేసిన ధర్మాసనం.. ఒకవైపు సిట్ విచారణ జరుగుతున్న సమయంలో సీఎం మీడియా ముందుకు వచ్చి ప్రకటన చేయాల్సిన అవసరం ఏమున్నదని సూటిగా ప్రశ్నించింది. ప్రస్తుత పరిస్థితుల్లో కొత్తగా నియమించిన సిట్ సరిగ్గా విచారణ › 7వ పేజీలో